# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## కేంద్రం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి..

- సమైక్య రాష్ట్రంలో వారికి తీవ్ర అన్యాయం
- అసెంబ్లీలో తీర్మాణం చేసినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు
- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్
- సీఎం కేసీఆర్ , వాల్మీకి మహర్షి చిత్రపటానికి క్షీరాభిషేకం



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** వాల్మీకి బోయకులస్తులు సమైక్య రాష్ట్రంలో తీవ్ర అన్యాయానికి గురయ్యారని, వారికి న్యాయం చేసేందుకు సీఎం కేసీఆర్ ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశారని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో వాల్మీకి బోయ నాయకులతో కలిసి సీఎం కేసీఆర్, వాల్మీకి మహర్షి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 1956 నుంచి తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి బోయలు కోరుతున్నా ఎవరు పట్టించుకోలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడకముందు ఎస్టీ జాబితాలో ఉన్న వాల్మీకులకు ఆ తర్వాత తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఆర్థికంగా ఎంతో వెనకబడిన వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చితే రాజకీయంగా, ఉద్యోగ పరంగా అవకాశాలు లభిస్తాయన్నారు. గతంలో అసెంబ్లీలో రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి పంపినా ఫార్మాట్ మార్చి పంపాలని కోరడంతో మళ్లీ పంపించినట్లు తెలిపారు. రిజర్వేషన్ కోల్పోవడం వల్ల వాల్మీకులు ఎంతో వెనబడ్డారన్నారు. రిజర్వేషన్ కల్పనతో ఉమ్మడి జిల్లాలో వాల్మీకులకు న్యాయం జరుగుతుందన్నారు. రామాయణం మహా కావ్యాన్ని రచించడం వల్లే రాములు, సీత, లక్ష్మణుల గురించి ప్రపంచానికి తెలిసిందన్నారు. రామాయణం రచించిన గొప్పజాతి వాల్మీకులదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా డైరెక్టర్ సాయిలు, వాల్మీకి బోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కౌన్సిలర్ రామ్‌లక్ష్మణ్, నాయకులు పెద్ద నరసింహ, యుగంధర్, కురుమూర్తి, బచ్చి రాములు, విజయ్‌కుమార్, మద్దిగట్ల కృష్ణ, వెంకట్‌రాములు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కంటి వెలుగు కార్యక్రమం...



జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 2వ విడత కంటి వెలుగు వైద్య శిబిరాలు నాగర్‌కర్నూల్ జిల్లాలో నిరాటంకంగా విజయవంతంగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. జిల్లాలో 50 వైద్య బృందాలని ఏర్పాటు చేసి 100 రోజుల్లో జిల్లాలోని సుమారు 9.7లక్షల మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించి నేటి వరకు జిల్లాలో మొత్తం 1.23లక్షల మందికి కంటి పరీక్షలు పూర్తి చేశామన్నారు. ఇందులో ఇప్పటి వరకు 15,690 మందికి దగ్గరి చూపు సమస్యలను గుర్తించి వారికి వెంటనే కంటి అద్దాలను అందజేసినట్లు పేర్కొన్నారు. దూరపు చూపు సమస్య ఉన్న వారికి రూ.10,594 మందిని గుర్తించి అవసరమైన వారికి కంటి అద్దాలకై ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేశామన్నారు. కంటి వెలుగు కార్యక్రమం అమ్రాబాద్, లింగాల చెంచు పెంటల్లోని గిరిజనులకు వరప్రదాయినిగా మారినట్లు తెలిపారు. 41 గ్రామ పంచాయతీల్లో 55 హాబిటేషన్లలో 7500పై చిలుకు జనాభా నివసిస్తున్నారని, వారికి కంటి సమస్యలు వచ్చిన చూపు సమస్య వచ్చిన పట్టించుకోకుండా జీవనం గడిస్తుంటారని, అలాంటి వారికి కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి దగ్గరి చూపు అద్దాలు, దూరపు చూపు అద్దాలు ఇవ్వడంతో కంటి సమస్యలకు సరైన మందులు అందిస్తున్నట్లు తెలిపారు. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం చెంచుల పట్ల నేత్ర వరప్రదాయనిగా మారిందన్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రజలు, చెంచు పెంటల్లోని ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం కలెక్టర్ కోరారు.

## ప్రతి గడపకు హత్ సే హత్ జోడో అభియాన్ పాదయాత్ర

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** ఏఐసీసీ మరియు పీసీసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా హత్ సే హత్ జోడో అభియాన్ పాదయాత్రలో భాగంగా తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో హత్ సే హత్ జోడో అభియాన్ పాదయాత్రను మాజీ మంత్రి వర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగం శశిధర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగం జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడు లేనటువంటి, ఎప్పుడు చూడని కనీ, విని ఎరుగని విధంగా రాహుల్‌గాంధీ చేపట్టినటువంటి భారత్ జోడో పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయుటటువంటి యాత్ర అని పేర్కొన్నారు. దేశంలో విభజించి పాలించే ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరితో ప్రేమ, స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి జీవించి దేశ ప్రజలందరు ఏకతాటిపై నడవాలని రాహుల్‌గాంధీ పాదయాత్ర చేపట్టారన్నారు. భారత్ జోడో పాదయాత్ర యొక్క ఉద్దేశాన్ని ప్రజలకు తెలియజేసేలా హత్ సే హత్ జోడో అభియాన్ అని ప్రతి వీధికి, ప్రతి ఇంటికి, ప్రతి గడపకు తెలియజేసేలా కార్యక్రమాన్ని ప్రారంభించాలని మండల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతకు ముందు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ గావించారు. వివిధ పార్టీలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీ నాయకులు మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాదయాత్రకు విచ్చేసిన నాగం జనార్ధన్‌రెడ్డిని శాలువా, గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



హత్ సే హత్ జోడో అభియాన్ కార్యక్రమంపై అవగాహన



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాగం



నాగం జనార్ధన్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## సీఎం కేసీఆర్‌ను కలిసిన మంత్రి, ఎమ్మెల్యేలు

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** వాల్మీకిబోయలు, పెద్ద బోయలు, ఖాయితీ లంబాడాలు, మాలి సహా బేదర్, కిరాతక, నిషాది, భాట్ మధురాలు, చమర్ మధురాలు, చుండువల్లు తలయారి కులాలను ఎస్టీల్లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా పలువురు ప్రజా ప్రతి నిధులు ఆయా కుల సంఘాల నేతలు సీఎం కేసీఆర్ ని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కృష్ణమోహన్ రెడ్డి, డా.వి.అబ్రహం, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, సహా ఇతర ప్రాంతాల నేతలు ఆయా నియోజకవర్గాలకు చెందిన పలు కుల సంఘాల నేతలున్నారు.



కేసీఆర్ కు పుష్ప గుచ్ఛంతో అభినందనలు తెలిపుతున్న మంత్రి, ఎమ్మెల్యేలు

## సమస్యలను విని..
## పరిష్కారానికి ఆదేశించి..!

- న్యూమోతినగర్‌లో పర్యటించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్
- కాలనీవాసులతో ఆత్మీయ సమావేశం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** న్యూమోతినగర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం పర్యటించారు. మున్సిపల్ పరిధిలోని 35వ వార్డులో ప్రజలు ఎందుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. స్థానికులతో ముఖాముఖి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించారు. రోడ్ల నిర్మాణం, ఎలక్ట్రికల్ స్తంభాలు, నూతన వీధి దీపాల ఏర్పాటు నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్ అధికారులను ఆదేశించారు. వచ్చే రెండు రోజుల్లో అన్ని పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. న్యూ మోతీ నగర్‌కు చెందిన కొండయ్య ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మంత్రి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కాలనీలోని పోచమ్మ అమ్మవారి పునర్ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వర్షగిరి ఆంజనేయ స్వామి దేవాలయం పక్కన నూతనంగా నిర్మించనున్న శివాలయ నిర్మాణానికి శ్రీశ్రీశ్రీ సిద్ధలింగేశ్వరస్వామితో కలిసి భూమిపూజ చేశారు.



కొండయ్యకు ఆర్థికసాయం అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



శివాలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

### సారూ మాకు లైటు లేదు..

న్యూ మోతినగర్‌లో సమావేశం జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న వృద్ధురాలు యాదమ్మ అక్కడికి చేరుకున్నది. మంత్రితో తన గోడును వెల్లబోసుకున్నది. సారూ మా గల్లీలో తమ ఇంటి ముందు లైటు లేదని, చీకట్లో వెళ్లడానికి చాలా ఇబ్బంది అయితున్నదని తెలిపింది. తనకు కండ్లు కూడా సరిగా కనపడవని లైటు ఏర్పాటు చేసేలా చూడాలని కోరింది. తక్షణమే స్పందించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విద్యుత్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రేపటి వరకు యాదమ్మ ఇంటి ముందు కరెంట్ పోల్ ఏర్పాటు చేసి లైటు పెట్టాలని ఆదేశించారు.

## జాతీయ రహదారుల పనులకు అనుమతులు జారీ చేయాలని వినతి..

**కల్వకుర్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ పోతుగంటి రాములు గతంలో పలు జాతీయ రహదారుల పనులకు ప్రతిపాదనలు చేశారు. జారీ చేసిన ప్రతిపాదనలను పరిశీలించి సత్వరమే అనుమతులు జారీ చేయాలని కోరుతూ న్యూ ఢిల్లీలో శుక్రవా రం జాతీయ రహదారుల డైరెక్టర్ జనరల్ రవికి వినతి పత్రం అందించారు. స్పందించిన ఆయన త్వరలోనే అనుమతులు అందిస్తానన్నారు.



జాతీయ రహదారుల డైరెక్టర్ జనరల్ రవికి వినతి పత్రం అందజేస్తున్న ఎంపీ రాములు

## జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని శుక్రవారం సాయంత్రం డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్ సందర్శించారు. జిల్లా ఎస్పీ కార్యాలయానికి విచ్చేసిన డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్‌ను జిల్లా ఎస్పీ కె.మనోహర్, అడిషనల్ ఎస్పీ కె.రామరావులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికి పోలీస్ సిబ్బంది డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్‌కు గౌరవ వందనం చేశారు. అనంతరం జిల్లాలోని పోలీస్ అధికారులతో డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్ సమావేశం నిర్వహించి జిల్లాలో జరుగుతున్న నేరాల విషయాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టడంతో జిల్లా పోలీస్ అధికారులను అభినందించారు.



డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పీ



గౌరవ వందనం చేస్తున్న పోలీస్ సిబ్బంది

## మృత్యుఒడిలోకి వంట నిర్వాహకులు..

- డీసీఎం-కారు ఢీ... నలుగురు మృతి...
- ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు, మరో గ్రామానికి చెందిన యువకుడు..
- గ్రామాల్లో నెలకొన్న తీవ్ర విషాదం..



ప్రమాదంలో నుజ్జు నుజ్జు అయిన కారు



ప్రమాదానికి గురైన డీసీఎం

**వెల్దండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఓ శుభకార్యంలో వంటలు చేయడానికి వెళ్లి తిరిగి వస్తున్న తరుణంలో వెల్దండ మండలం పోతేపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన యువకులు మృత్యువడికి చేరుకున్న సంఘటన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుమ్మలూర్ గేటు సమీపంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధానరహదారిపై గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... వెల్దండ మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన బైకాని యాదయ్య (34), కేశవులు (35), ముత్త శ్రీనివాసులు (30), లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామస్వామి (32)లు వీరందరు శుభకార్యాల్లో వంటలు చేస్తూ జీవితాలను వెల్లదీస్తున్నారు. మండలంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల్లో శుభకార్యాలతో పాటు ఇతర కార్యక్రమాలు వంటలు చేస్తూ మంచి పేరు తెచుకున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ నుంచి ఓ శుభకార్యంలో వంటలు చేయడానికి పిలుపు రావడంతో గురువారం తెల్లవారుజామున షిఫ్ట్ కారు నెం.ఏపీ11ఏసీ3336లో తరలివెళ్లారు. అక్కడ వంటలు ముగించుకొని శుక్రవారం మరో శుభకార్యంలో వంటలు చేయాల్సి ఉండగా... గురువారం రాత్రి 11 గంటల తర్వాత హైదరాబాద్ నుంచి తరలివస్తుండగా తుమ్మలూరు గేటు సమీపంలోకి రాగా ఆమనగల్లు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం వాహనం తన ముందు వాహనాన్ని ఓవర్ టేక్ చేయి బోయి ఎదురుగా వస్తున్న కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాదయ్య, కేశవులు, శ్రీనివాసులు, రామస్వామిలు అక్కడికక్కడే మృతి చెందారు. డీసీఎం వాహనం కారును ఢీకొట్టి దాదాపు 500 మీటర్ల మేర వెళ్లి ఓ చెట్టుకు గుద్దుకొని నిలిచిపోయింది. డీసీఎం డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. గమనించిన చుట్టు ప్రక్కల వారు స్థానిక పోలీసులకు సమాచారమివ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కారులో ఇరుక్కున మృతదేహాలను స్థానికుల సహాయంతో బయటకు తీశారు. పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. గ్రామంలోని ప్రజలందరు గాడ నిద్రలో ఉండగా మరణవార్త తెలియగానే ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కుటుంబ సభ్యులు, బంధువులు బోరున విలపిస్తూ హైదరాబాద్‌కు తరలివెళ్లారు. మృతి చెందిన ఒక్కో కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని బీఆర్ఎస్ నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, జక్కుల చిన్న జంగయ్యయాదవ్‌తో పాటు గ్రామస్తులు, బంధువులు మృతదేహాలతో జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఒకే గ్రామానికి చెందిన యువకులు మృతి చెందడంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. ధర్నా చేస్తున్న యువకులను శాంతింపజేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



బైకాని యాదయ్య (ఫైల్)



కేశవులు(ఫైల్)



శ్రీనివాసులు(ఫైల్)



రామస్వామి(ఫైల్)

### మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై తుమ్మలూరు గేటు సమీపంలో లారీ-కారు ఢీకొన్న సంఘటనలో వెల్దండ మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు యాదయ్య, ఎం.శ్రీనివాసులు, కేశవులు, లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామస్వామిలు మృతి చెందారు. మృతుల - మిగతా4లో..

## నవాబ్‌పేట కస్టర్డ్ యాపిల్ యూనిట్ నిర్వహణ భేష్..

**కంటి వెలుగు శిబిరాలకు మొబిలైజేషన్ పెంచండి..**
**ఉపాధిహామీ పథకం కింద కూలీల సంఖ్యను పెంచాలి..**
**ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి..**
**జిల్లా కలెక్టర్ జి.రవినాయక్**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** నవాబ్‌పేట మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో నిర్వహిస్తున్న కస్టర్డ్ యాపిల్ యూనిట్ నిర్వహణ బాగుందని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన నవాబ్‌పేట తహసిల్దార్ కార్యాలయాన్ని ఎంపీడీఓ కార్యాలయాన్ని మండల మహిళా సమాఖ్యలో నిర్వహిస్తున్న కస్టర్డ్ యాపిల్ యూనిట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తహసిల్దార్ కార్యాలయంలో ధరణి సెక్షన్‌ను సందర్శించి ఇప్పటివరకు ధరణి కింద మండలంలోని బుక్ అయిన స్లాట్స్, ప్రత్యేకించి శుక్రవారం బుక్ అయిన స్లాట్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని తీగలపల్లి గ్రామానికి చెందిన ఎండి.జహంగీర్ అనే భూ విక్రయిదారంతో జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడుతూ ధరణి కింద స్లాట్ ఎప్పుడు బుక్ చేసుకున్నారని ఏం టైం ఇచ్చారని అడిగారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం తనిఖీ చేసి ఎంపీడీఓ శ్రీలత, ఎంపీఓ, సీసీ లతో మాట్లాడారు. ఉపాధిహామీ పథకం కింద కూలీల సంఖ్య, చేస్తున్న పనుల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ కింద కూలీల సంఖ్యను పెంచాలని ఇప్పుడు ఎలాంటి పంట కోతలు వంటివి లేనందున ప్రతి గ్రామంలో కనీసం 35మంది కూలీలైనా పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇందుకుగాను ఎంపీడీఓ, ఏపీఓ, సీసీలు క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో తిరిగి కూలీల సంఖ్య పెంచే విధంగా చూడాలన్నారు. ఆ తరువాత మండల మహిళా సమాఖ్య భవనంలో నిర్వహిస్తున్న కస్టర్డ్ యాపిల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సెంటర్‌లో ఏం చేస్తున్నారని? ఏ సీజన్‌లో సీతాఫలాలు వస్తాయని? గుజ్జు తీసి ఎక్కడికి పంపిస్తారని..? సీజన్ ఎప్పుడు ప్రారంభం అవుతుందని, ఎంత లాభం వస్తుందని, వచ్చిన లాబాన్ని ఏం చేస్తున్నారని తదితర వివరాలను నిర్వాహకుల ద్వారా అడిగి తెలసుకున్నారు. ఎంఎంఎస్ లో కస్టర్డ్ యాపిల్ యూనిట్ తో పాటు చింతపండు యూనిట్ కూడా నిర్వహిస్తున్నామని ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కస్టర్డ్ యాపిల్ సేకరించి దాని ద్వారా గుజ్జు తీసి స్కూప్ కంపెనీకి పంపిస్తామనిచ, దీని ద్వారా వచ్చిన లాభాన్ని మండలంలోని మండల మహిళ సభ్యులకు పంపిణీ చేస్తామని అలాగే దీంతో పాటు చింతపండు తయారుని కూడా రైతుల నుండి సేకరించి చేస్తామని గడిచిన రెండేళ్ల నుండి ఈ యూనిట్ ను నిర్వహిస్తున్నాట్లు ఎంపీడీఓ శ్రీలత తెలిపారు. కస్టర్డ్ యాపిల్, చింత పండు యూనిట్ పనులకు హాజరైన అనంతరం తిరిగి వారి సొంత పనులు చూసుకుంటారని తెలిపారు. ఇదే యూనిట్‌లో టమాట తయారు చేసేందుకు కూడా మహిళలు సిద్దంగా ఉన్నారని అందుకు అనుమతి కోరగా జిల్లా కలెక్టర్ సమ్మతించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండలంలోని ఎన్మనగండ్ల గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ జనాభా?18 సంవత్సరాలు పైబడిన వారి సంఖ్య, కంటి వెలుగు శిబిరం కింద పరీక్షించాల్సిన వారి లక్ష్యం, ఇప్పటి వరకు పరీక్షించిన వారి సంఖ్య రీడింగ్ అద్దాల పంపిణీ, ప్రిస్క్రిప్షన్ అద్దాల వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు, కంటి వెలుగు వైద్య శిబిరం వైద్యురాలితో అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ భర్త హనుమంతుతో కంటి వైద్య శిబిరానికి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరిని పరీక్షించుకునేలా చేయాలని, ప్రతి ఒక్కరు కంటి వెలుగు వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేయుంచుకునే విదంగా ముందే గ్రామంలో తెలియజేయాలని సూచించారు. కాగా ఇప్పటి వరకు 1378 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 225మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేయడా, 106 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలు ఇచ్చేందుకు ఆర్డర్ చేసినట్లు వైద్యులు కలెక్టర్ కు వివరించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, నవాబుపేట ఎంపీడీఓ శ్రీలత, డిప్యూటీ తహసిల్దార్ లిచతారెడ్డి, తదితరులు ఉన్నారు.



నవాబుపేట గ్రామంలో చింతపండె తయారు యూనిట్ ను పరిశీలిస్తున్న కలెక్టర్



కంటి వెలుగు కార్యక్రమంలో వైద్య అదికారులతో కలెక్టర్ రవి నాయక్

## ఉపాధి పథకంలో చేపట్టిన నిర్మాణ పనులు మార్చినాటికి పూర్తి చేయాలి

**గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



**ఇటిక్యాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** మన ఊరు మనబడి కార్యక్రమం కింద ఎంపికైన పాఠశాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అంగన్‌వాడి, సబ్ సెంటర్ల నిర్మాణ పనులను మార్చి నాటికి పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ హాలులో పంచాయతీరాజ్ ఎస్‌ఈ, డిఇలు, ఎఈలు, ఎంపిడిఓలు, విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా సూచించిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద 161 పాఠశాలలో టాయిలెట్లు, కిచెన్‌షెడ్, కంపౌండ్ వాల్ పనులు త్వరగతి పూర్తి చేయాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన 24 పాఠశాలలకు గాను మూడు ప్రారంభించుకునాననమని, ఇంకా 5 పాఠశాలలు ప్రారంభానికి సిద్దంగా ఉన్నాయని, మిగిలిన వాటిలో పనులు పూర్తి చేయాలని, మన ఊరు మనబడి కార్యక్రమం కింద జిల్లాలో ఎంపికైన పాఠశాలలో - మిగతా4లో..

# సామూహిక వివాహ మహోత్సవాలు

- ఎంజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభమైన పెళ్లి సందడి
- సందడిగా మారిన నాగర్‌కర్నూల్ పట్టణ ప్రాంతం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** ఎంజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5వ సారి 220 జంటలకు నిర్వహించేబోయే పెళ్లి వేడుక అంగరంగా వైభవంగా శుక్రవారం ప్రారంభమైంది. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఎంజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత నాలుగు పర్యాయాలు సామూహిక వివాహ మహోత్సవాలు నిర్వహించారు. ప్రస్తుతం 5వ సారి నిర్వహిస్తున్న సామూహిక వివాహ మహోత్సవ వేడుకలు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలువనుంది. నూతన వధువరులకు వివాహ మహోత్సవ ప్రదేశంలో లక్ష్మి నర్సింహ్మాస్వామి పూజతో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి జముల దంపతులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెహింద ఫంక్షన్, పసుపు దంచుట, నూతన వధువులకు గాజుల వేయట కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి జమున దంపతులు పెళ్లి కుమారుడులకు తలపాగ చుట్టి ఆశీర్వదించారు.



పెళ్లి కుమారుడికి తలపాగ చుట్టుతున్న ఎమ్మెల్యే మర్రి



పెళ్లి కుమార్తెలను ఆశీర్వదిస్తున్న మర్రి జమున



గాజులు వేసుకుంటున్న వధువులు



మెహిందిని చూయిస్తున్న వధువులు







పసుపు కొట్టు కార్యక్రమం

## 2వ సారి అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్రమోడీ..

# అవినీతి రహిత పాలన కొనసాగిస్తుంది

- ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో రాష్ట్రానికి ఇళ్లను మంజూరు చేస్తే డబుల్ బెడ్ రూమ్ పేరుతో నిధుల దారి మళ్లింపు..
- వనపర్తిలో రోడ్ల విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న వారికి నష్టపరిహారం చెల్లించాలి
- బీజేపీ జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** నిరంకుశ, అవినీతి, కుటుంబ పాలనతో గోస పడుతున్న ప్రజల కోసం ప్రజా గోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ లో భాగంగా వనపర్తి పట్టణ కేంద్రంలో కార్నర్ మీటింగ్ పట్టణ అధ్యక్షులు బి.రామ్మోహన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా మాజరైనా జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొని ఆయన మాట్లాడుతూ 2వ సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ మచ్చలేని అవినీతి రహిత పాలన అందిస్తున్నారని మహిళల కోసం 8కోట్ల ఉజ్వల ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్వచ్ఛభారత్ పేరుతో కోట్లాది మరుగుదొడ్లు, బాలింత కిట్లు, రైతుల కోసం ఏటా రూ.6వేలు, కిసాన్ సమ్మది నిధి ఎరువుల సబ్సిడీ ప్రతి ఏటా పంట మద్దతు ధర పెంపు లాంటి కార్యక్రమాలతో ప్రజలకు తోడుగా ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రదానమంత్రి ఆవాస్ యోజనలో రాష్ట్రానికి రూ.2లక్షల ఇండ్లను మంజూరు చేస్తే డబుల్ బెడ్ రూమ్ పేరుతో నిధులను దారి మళ్లించి పేద ప్రజల సొంతింటికలను దూరం చేశారని ప్రధాని మోదీ ఫోటో పెట్టాల్సి వస్తుందన్న కారణంతో 8ఏళ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ప్రతి సంవత్సరం కుటుంబంలోని ప్రతి వ్యక్తికి రూ.5లక్షల కవర్ తో ఆయూష్మాన్ భారత్ పథకరం ద్వారా లబ్ది పొందవచ్చునని అన్నారు. వనపర్తిలో రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారికి నష్టపరిహారం చెల్లించకుండా ప్రభుత్వ నియమాలకు వ్యతిరేకంగా మంత్రి నిరంజన్‌రెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను రోడ్ల విస్తరణ బాధితులకు కేటాయిస్తున్నారని మంత్రికి చేతనైతే నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. రైతు బంధుతో సాగుకు పెట్టుబడి అందిస్తున్న కేసీఆర్ భూమి ఉన్న రైతులు చనిపోతే రైతు భీమా ఇస్తున్నాడని మరో పక్క భూమితో సంబంధం లేకుండా ప్రదానమంత్రి మోదీ పోస్టాఫీస్ లో కేవలం రూ.399తో రూ.10లక్షల భీమా సౌకర్యాన్ని కల్పించాడని అన్నారు. రాష్ట్రంలో దళితులందరికి దళత బంధు అందించాలంటే మరో 40ఏళ్లు పడుతుందని దళిత బంధు కూడా బోగస్ అని కార్నర్ మీటింగ్ జరుగుతున్న కర్రెమ్మ గుడి కాలనీ అంతాదళితులు, మైనార్టీలు, బీసీల సమూహమని మరి ఈ దళిత వాడలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందించలేదని వనపర్తికి నాలుగు దిక్కుల షో రూమ్ లో బొమ్మల మాదిరిగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్నాయని ఎన్ని ఏళ్లు అయిన వాటి నిర్మాణం పూర్తికాదని దానికి కారణం లబ్దిదారులు వేలల్లో ఉన్నారని వారు కట్టింది మాత్రం వందల్లో ఉన్నాయని విమర్శించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు పెద్ద పెద్ద ఫంక్షన్ హాల్ మీటింగులు, బహిరంగ సభలు కాకుండా ప్రతి 3,4పోలింగ్ బూత్ ల పరిధిలో ఒక శక్తి కేంద్రంలో కార్నర్ మీటింగులు ఏర్పాటు చేయాలని ప్రతి బూతు పరిధిలో 100లేదా 200 వరకు ఉన్న ప్రతి ఇంటిని సందర్శించి పార్టీ కరపత్రాన్ని అందజేస్తూ ప్రతి ఇంటి నుండి ప్రజలు కార్నర్ మీటింగ్ లో పాల్గొనేందుకు చూసే బాద్యత బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జీలదేనని ప్రతి ఇంటి పై చిన్న కమలం పువ్వు గుర్తు ఆర్ట్ వేయించాలని సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఇంచార్జీ బోసుపల్లి ప్రతాప్ తో పాటు జిల్లా బీజేపీ నాయకులు, మహిళా మోర్చ నాయకురాలు, యువ మోర్చ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: సీఐ రవిబాబు



ఆటో డ్రైవర్స్‌కు తగు సూచనలు చేస్తున్న సీఐ రవిబాబు

**మహబూబ్‌నగర, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** నారాయణపేట సీఐ రవిబాబు జిల్లా కేంద్రంలో ఉన్న ఆటో డ్రైవర్లతో సీఐ ఆఫీస్ లో ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ట్రాపిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఆటో డ్రైవర్లు ఆటోలను ఎక్కడపడితే అక్కడ ఆటోలు ఆపరాదని ఆటో స్టాండ్‌లోనే నిలిపివేయాలని ముఖ్యంగా రోడ్డు వెడల్పులు ఉన్న ప్రాంతాల్లో ఆటో స్టాండ్‌లను ఏర్పాటు చేసుకోవాలని అలాగే రోడ్డే వెడల్పు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం కలిగించే విధంగా ఆటోలను పార్క్ చేసుకోరాదని జిల్లా కేంద్రంలో ఇక నుండి ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు పరచడం జరుగుతుందని ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా మైనర్లు ఆటోలు నడపరాదని ఎవరైనా లైసెన్సు లేకుండా ఆటో డ్రైవింగ్ చేస్తే ఆటోలను సీజ్ చేయడం జరుగుతుందని ఆటోలకు సంబందించిన పత్రాలను దగ్గర ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. అలాగే ఆటోలో పరిమితికి మించి ప్యాసింజర్స్‌ని ఎక్కించుకోరాదని ప్రతి ఒక్కరు డ్రైవింగ్ చేసే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని మిమ్మల్ని ఇబ్బందులకు గురి చేయడం మా లక్ష్యం కాదని ప్రతి ఒక్కరు ట్రాపిక్ నిబంధనలు పాటించి జిల్లా అభివృద్దిలో భాగస్వాములు కావాలని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, పోలీసు సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు నేతలు

**పాన్‌గల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దావూద్‌ఖాన్ పల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన ఓ వివాహ వేడుకకు నియోజకవర్గంలో నాయకులు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ సుధాకర్‌రావు, కాంగ్రెస్ ఇంచార్జీ చింతలపల్లి జగదీశ్వర్‌రావు, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు అభిలాష్ రావులు హాజరై నూతన వధూవరులు నరేష్, పల్లవి లను ఆశీర్వదించారు. వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించిన వారిలో మండల పరిషత్ అధ్యక్షుడు మామిళ్లప్లి శ్రీధర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వెంకటయ్య నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రాము యాదవ్, స్థానిక సర్పంచ్ నగేష్ నాయుడు, ఎంపీటీసీ సుబ్బయ్య యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు అడ్వకేట్ రవి కుమార్, రఘుపతి నాయుడు, జ్యోతి నందన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తిరుపతయ్య నాయుడు, నవీన్‌రెడ్డి, బాలవర్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# దేవరకద్రలో ఆగిన ఎక్స్‌ప్రెస్ రైళ్ళు

- ఆనందంలో మండల ప్రజలు




దేవరకద్ర రైల్వేస్టేషన్‌లో ఆగిన ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్ రైలు



హైద్రాబాద్ వెళ్ళడానికి కొనుగోలు చేసిన టిక్కెట్‌లను చూయిస్తున్న ప్రయాణికులు

**దేవరకద్ర, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగాయి. దేవరకద్రలో చాలా ఏళ్ళ నుండి ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆపాలని మండలంతో పాటు పరిసర ఇతర మండలాలకు చెందిన చాలామంది కోరుతున్నారు. వచ్చిన ప్రతి నాయకుడికి మొరపెట్టుకొన్నారు. ఆ కల చాలా రోజుల తరువాత నిజమైంది. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఇతర అధికారుల ప్రత్యేక చొరవతో దేవరకద్రలో హైద్రాబాద్ వైపు వెళ్ళే ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగడం ప్రారంభమైంది. దేవరకద్ర రైల్వేస్టేషన్‌లో మొదట రోజు ఉదయం ఇంటర్‌సిటి, సాయంత్రం తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగాయి. దీంతో చాలామంది, హైద్రాబాద్‌కు వెళ్ళే ప్రయాణికులు ఈ రైళ్ళలో ప్రయాణం చేశారు. మొదటిరోజు దేవరకద్ర నుండి ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో ప్రయాణించడం కొత్త అనుభూతినిని ఇచ్చిందని ఈ రైళ్ళలో ప్రయాణం చేసిన వారు అన్నారు. అసలు దేవరకద్రలో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగుతాయా లేదా..చాలా మంది అనుమానంతో ఉన్నారు. కాని ఏ సమస్య లేకుండా దేవరకద్రలో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగడంతో వారి అనం దానికి అవధుల్లేకుండా పోయింది. ప్రస్తుతం దేవరకద్రలో హైద్రాబాద్ వైపు వెళ్ళే ఎక్స్‌ప్రెస్ రైళ్ళను మాత్రమే సంబందిత అధికారులు ఆపుతున్నారు. ఈ రైళ్ళ వల్ల ఆదాయాన్ని బట్టి కర్నూల్ వైపు వెళ్ళే రైళ్ళను కూడ దేవరకద్రలో ఆపే అవకాశం ఉంది. ఈ విషయంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు దేవరకద్రలో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగుతున్నాయన్న విషయం తెలిసేలా తగు చర్యలు తీసువొవాల్సిన అవసరం ఎంతైన ఉంది.



**ఎమ్మెల్యే వల్లే సాధ్యం : బండ హన్మిరెడ్డి, యూత్‌నాయకుడు దేవరకద్ర**



ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవతోనే దేవరకద్రలో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగడానికి ఆస్కారమేర్పడింది. దేవరకద్రలో చాలా రోజులుగా ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్ళే చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఆ సమస్యే లేదు. ఈ విషయంలో నాయకులు, సంబందిత అధికారులు అందరూ బాగా సహకరించారు. దేవరకద్రలో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగుతుండటంతో చాలా ఆనందంగా ఉంది. దీంతో మండల ప్రజల తరపున ఎమ్మెల్యే ఆలకు, రైల్వే అధికారులను ప్రత్యేక కృతజ్ఞతలు.

# నూతన రహదారుల ఏర్పాటుకు భూమి పూజ

**పాన్‌గల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని షాగాపూర్ గ్రామానికి సమీపంలో రైతుల సౌకర్యార్థం నూతన రహదారుల ఏర్పాటు కోసం ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డిభూమి పూజ చేశారు. శుక్రవారం స్థానిక సర్పంచ్ మౌనిక తిరుపతి రెడ్డి యాదవ్, ఎంపీటీసీ సుబ్బయ్య యాదవులతో కలిసి ఆయన రోడ్డు ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టారు. రైతులు, గ్రామస్తుల కోరిక మేరకు వ్యవసాయ పొలాలకు గతంలో తమ పొలాలకు వెళ్లే రహదారులు ఇబ్బందికరంగా మారడంతో దాదపు రూ.10లక్షలతో వేరువేరుగా రహదారుల ఏర్పాటు కోసం ఎస్డీఎఫ్ నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టినట్లు ఎంపీపీ తెలిపారు. రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలను చేపట్టడం జరిగిందని రైతుల బాగుకోసం ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్ రెడ్డి సహాకరంతో గ్రామాల అభివృద్ధి కోసం నిధుల కేటాయింపు కోసం కృసిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైత సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వెంకటయ్య నాయుడు, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాము యాదవ్, మండల యూత్ అధ్యక్షులు సాయికుమార్ రెడ్డి, ఉసర్పంచ్ తో పాటు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రఘుపతి నాయుడు, నాయకులు అడ్వకేట్ రవి కుమార్, జ్యోతి నందన్ రెడ్డి, తిరుపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



రహదారికి భూమి చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## నేడు వెల్టూరులో శివస్వాముల ఇరుముడి కార్యక్రమం



విలేకరులతో మాట్లాడుతున్న శివ స్వాములు

**పెద్దమందడి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో శనివారం శివాలయం దగ్గర శివ స్వామి ఇరుముడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గురుస్వామి శివ స్వామి, స్వాములు ఉదయ్ కుమార్, శివ, రమేష్, శివ స్వాములు తెలిపారు. శివ స్వాముల 41రోజు దీక్ష పూర్తి చేసుకోని శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించే బసవాభిషేకం, పాలాభిషకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉదయం 10గంటలకు శివ స్వాముల, భక్తుల ఇరుముడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం శ్రీశైలం మల్లికార్జున స్వామి దగ్గరికి బయలు దేరుతున్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం



ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఏపీడీ రేణుక

**ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సల్కెలాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ గా మిరపకాయల వ్యాపారాన్ని డీఆర్‌డీ ఏపీడీ రేణుక ప్రారంభించారు. మహిళలు స్వశక్తితో ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో మహిళతేపై చేయిగా నిలవాలని అన్నారు. మహిళలుఅన్ని రంగాల్లో ముందు ఉండాలని అన్నారు. ఆర్థిక అభివృద్ధిని బలోపేతం చేసుకోని జీవనోపాధి పొందాలని సూచించారు. అనంతరం రోడ్డు మీద తాండా గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. కంటి వెలుగు కేంద్రాల వద్ద ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నాగమణి, సీసీ లు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంగంపల్లి గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన డీఎల్పీఓ రఘునాథ్‌రెడ్డి



గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్పీఓ రఘునాథరెడ్డి

**పెద్దమందడి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మంగంపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయితీ రికార్డులను డీఎల్పీఓ రఘునాథ్‌రెడ్డి తనిఖీ చేశారు. అనంతరం పల్లె ప్రగతి, ప్రకృతి వనం, నర్సరీని, తడి పొడి చెత్త షెడ్డును తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా డీఎల్పీఓ రఘు నాథ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పని చేసే అభి వృద్ధి పనులను ఎప్పటిక ప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని అన్నారు. ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి గ్రామంలోని పారిశుద్య చర్యలు చేపట్టి గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంచడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. రోడ్డుకు ఇరు వైపులా నీరు పోసి ఎండిపోకుండా చూడాలని అన్నారు. పల్లె ప్రగత్య, ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు. వారితో పాటు పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

## మొక్కలకు నీరు పోసి బతికించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది

- చెట్టు చెట్టు నీరు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ అఫ్జల్



**పెద్దమందడి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం ప్రతిష్టాత్మకతలో భాగంగా మొక్కలు నాటి, నాటిన మొక్కలకు నీరు పోసి బ్రతికించుకునే బాద్యత అందరిదీ అని ఎంపీడీఓ అఫ్జల్ అన్నారు. శుక్రవారం చెట్టు చెట్టుకు నీరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలకు నీరు పోశారు. పెద్ద మందడి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ కాలం ఉన్నందున పల్లె ప్రగతి ప్రకృతి వనం, నర్సరీ, రోడ్డు ఇరువైపులా ఉన్న మొక్కలకు నీరు పోయాలని అన్నారు. గ్రామాలలో పారిశుద్య చర్యలు చేపట్టి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.

## నూతన మజీద్ నిర్మాణం ఆపాలి



పురపాలక మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న ముస్లింలు

**అమరచింత, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** అమరచింత పట్టణ జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన మసీదు నిర్మాణం ఆపాలని పురపాలక మేనేజర్ కృష్ణయ్య కు వినతిపత్రం అందజేశారు. మసీదు నిర్మాణం వల్ల ముస్లిం సోదరుల ఐక్యత దెబ్బతింటుందని అన్నారు. పటణ జామియా మసీదు అభిప్రాయం ముస్లింల అభిప్రాయం లేకుండా ఏకపక్షంగా కొందరు తమ స్థలంలో మసీదు నిర్మాణం చేపడుతున్నారని అన్నారు. మసీదు నిర్మాణానికి ఎలాంటి అనుమతులు మున్సిపాలిటీ ఇవ్వకూడదని వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో జామియా మసీద్ కమిటీ సభ్యులు కుతుబ్, అన్వర్, ఖాజా, అశ్వక్, ఖాసీం, తౌఫిక్, పాష, మలాగ్. మహిమూద్, గౌస్, షాకీర్, హహ్మద్, అబిద్ లు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



మృతదేహానికి నివాళులర్పిస్తున్న మండల అధ్యక్షులు

**లింగాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామానికి మూడవత్ గొబ్రియా గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి రూ.4 వేలు, 25 కిలోల బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి పథకంలో చేపట్టిన నిర్మాణ పనులు మార్చినాటికి పూర్తి చేయాలి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి భాగం)

మరుగుదొడ్ల నిర్మాణం, అదనపు గదులు, త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ, కంపౌండ వాల్, కలరింగ్ పనులు అన్నింటిని పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. పాఠశాలలో మొక్కలు నాటించాలని, పెయింటింగ్, పాత్‌వే పనులు త్వరగా పూర్తి అయ్యే విధంగా చూడాలని అన్నారు. స్కూల్ వారిగా పనులు పూర్తి ఆన్‌లైన్ రికార్డు నమోదు చేయాలన్నారు. ఎంపిడిఓలు తప్పనిసరిగా పాఠశాలలను తనిఖీ చేసి పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో పల్లె దవాఖానా నిర్మాణ పనులు, సబ్ సెంటర్ వారిగా నిర్మాణం పనులు పూర్తి చేయాలని, ఇసుక సమస్య లేకుండా చూడాలని, కూలీల సమీకరణ ఉండాలని, నర్సరీలలో మొక్కలకు నీళ్లు పెట్టడం చేస్తున్నారా లేదా పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఆధార్ నమోదులో పెండింగ్ ఉన్నవాటిని పూర్తి చేయించాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, పంచాయతీ రాజ్ ఎస్ఈ శివకుమార్, డిఈఓ సిరాజుద్దిన్, శిశుసంక్షేమ అధికారి ముసాయిదా బేగం, అసిస్టెంట్ డిఆర్‌డిఎ నాగేంద్రం, డిఇ రవిందర్, ఏఈలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుఒడిలోకి వంట నిర్వాహకులు

(మొదటి పేజీ తరువాయి భాగం)



కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. రోడ్డు ప్రమాదంలో యువకులు మృతి చెందడం చాలా బాధకరమని, కుటుంబాన్ని పోషించుకునే యువకులు ఇలా అర్ధంతరంగా మృతి చెందడం చాలా దుర్మార్గమన్నారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలోబీఆర్ఎస్ నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, జక్కుల చిన్న జంగయ్యయాదవ్, కిరణ్, అలీ, తానేష్‌తో పాటు ఉన్నారు.

## మన ఊరు మనబడి పనులు సకాలంలో పూర్తి చేయాలి



మన ఊరు మనడి పనులు పరిశీలిస్తున్న కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు

**లింగాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** మన ఊరు మనబడి పనులు సకాలంలో పూర్తి చేయాలని అంబట్‌పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తాహెర్ పాషా అన్నారు. శుక్రవారం మండలంలోని అంబట్‌పల్లి కాంప్లెక్స్ పరిధిలోని దత్తారం, జీలుగుపల్లి గ్రామంలోని మన ఊరు మనబడి పనులు పర్యవేక్షించారు. మన ఊరు మనబడి పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థులను పరిశీలించి లెర్నింగ్ ట్రాక్టర్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలతో అందించాలని నస్రీన్‌బేగం, నరేష్‌ను ఆదేశించారు. ఉపాధ్యాయుల బోధన విధానాన్ని టాన్జరిన్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిఆర్పి విష్ణు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడం హర్షించదగ్గ విషయం



**వనపర్తి రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** వాల్మీకి బోయల చిరకాల కోరిక అయిన ఎస్టీ పునరుద్ధరణ అంశంపై గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లప్ప కమీషన్ వేసి 2017లో అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపగా కేంద్రం చిన్న చిన్న కొరివిలు పెట్టి రిటర్న్ పంపించిందని తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఎన్.విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలిపే ఈ బిల్లును శుక్ర వారం వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక ఒరవతో ముఖ్యమంత్రి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుటకు మళ్లీ అసెం బ్లీలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించినందుకు తెలంగాణ వాల్మీకుల తరు పున ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద



**ఇటిక్యాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన బీమపల్లి కూతురు సురేఖ వివాహం కర్నూలులో జరిగిన వివాహానికి అదేవిధంగా ఎర్రవల్లి చౌరస్తా రాములు కుమార్తె వివాహానికి అంతేకాక బుక్కాపురం గ్రామానికి చెందిన నారాయణ కుమారుడి వివాహానికి చెందిన నారాయణ కుమారుడి వివాహానికి ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతేకాక ఎర్రవల్లి చౌరస్తాలో బీచుపల్లిగౌడ్ నూతన గృహ ప్రవేశానికి ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం హాజరయ్యారు.

## తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైలుకు బిఆర్ఎస్ నేతల పూజలు

**దేవరకద్ర, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** దేవరకద్ర రైల్వే స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం తుంగభద్ర రైలుకు బిఆర్ఎస్ నాయకులు పూజలు నిర్వహించారు. దేవరకద్రలో ఎక్స్‌ప్రెస్ రైళ్ల ఆగుతుండడంతో వారు ఈ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారంతా టికెట్ కొనుగోలు చేసి తుంగభద్ర రైలులో మహబూబ్‌నగర్ వరకు ప్రయాణం చేశారు. కార్యక్రమంలో దేవకద్ర మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు కురువ కెంగూరి శ్రీకాంత్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాలరాజ్, నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకటేష్, కొండ భాస్కర్‌రెడ్డి రాధా కృష్ణ, మెడికల్ షాపు రాము, దొబ్బలి ఆంజనేయులు, యుగంధర్‌రెడ్డి, చలమారెడ్డి, మధు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.




## సామాన్యుడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లితే

# న్యాయం జరుగుతుందనే నమ్మకం కలగాలి

**నేరం చేసిన వారికి న్యాయస్థానంలో కఠినంగా శిక్ష పడినప్పుడే నేరాలు తగ్గుముఖం: డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్ ఐపీఎస్**

**జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన డీఐజీ**

**వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** సామాన్య ప్రజలు పోలీస్ స్టేషన్ కు వెళితే సత్వరమే న్యాయం జరుగుతున్న నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలని జోగులాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ ఐపీఎస్ పోలీసు అధికారులకు సూచించారు. ఆయన శుక్రవారం వనపర్తి జిల్లాలో పర్యటించారు. ముందుగా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న డీఐజీ వనపర్తి జిల్లా ఇంచార్జీ ఎస్పీ కె.మనోహర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా సాయుధ దళ పోలీసు చేత గౌరవ వందనం స్వీకరించారు. సమావేశ భవనంలో జిల్లాలోని పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలోని స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో పాల్గొన్న అధికారులతో ఒకొక్కరి పని తీరు వారి విదివిధానాల గురించి చర్చించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో డీఐజీ మాట్లాడుతూ దొంగతనాలు, నేరాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పగలు, రాత్రి గట్టి పెట్రోలింగ్ బీట్లు నిర్వహించాలని బ్లూకోర్స్, పెట్రో మొబైల్ సిబ్బంది అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ దయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారిని తక్షణమే ఆదుకోవాలని అన్నారు. ఫంక్షనల్ వర్టికల్స్ గురించి వారి యొక్క పని తీరు గురించి అడిగి తెలుసుకోని స్టేషన్ లోని వివిధ వర్టికల్స్‌లో సిబ్బంది పోటీతత్వంతో పనిచేసి మెరుగైన అభివృద్ధి ఆదుకోవాలని అన్నారు. ఫంక్షనల్ వర్టికల్స్ వారి యొక్క పనితీరు గురించి అడిగి తెలుసుకోని స్టేషన్ లో వివిధ వర్టికల్స్ లో సిబ్బంది పోటీతత్వంతో పనిచేసి మెరుగైన అభివృద్ధి సాధించాలని తెలిపారు. అలాగే కమ్యూనిటి పోలీసింగ్ లో బాగంగా సీసీ కెమరాల ఏర్పాటు వేగవంతం చేయాలని తద్వార నేర నియంత్రణ చేయవచ్చునని అన్నారు. నేరస్తుల నుపట్టుకోవడమే కాదు సరైన ఆధారాలతో నేరస్తులకు శిక్షలు పడేలా సరైన సమయంలో చార్జ్ షీటు దాఖలు చేయాలని అన్నారు. ప్రతి ఫైల్‌లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సీడీ ఫైల్ ను పొందుపరచాలని సూచించారు. ప్రొయాక్టీవ్ పోలీసింగ్ పై అధికారుల సిబ్బందిదృష్టి సారించాలని తెలిపారు. కేసుల దర్యాప్తులో జాప్యం పనికిరాదని నాణ్యతతో కూడిన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న కేసుల్లో సీసీ నెంబర్లు త్వరగా తీసుకోవాలని సూచించారు. గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీ నిర్వహించి సమూలంగా నిర్మూలించాలని, సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, యువకులకు, గ్రామాల వీపీఓలు, పోలీసు అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాల్లో నిర్వహించాలని సూచించారు. ఈ నెల సమీక్ష సమావేశంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, డీఎస్పీ ఆనంద్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాచారి, కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని ఎస్సైలు, డీసీఆర్బీ సిబ్బంది, ఐటీ సెల్ సిబ్బంది ఉన్నారు.



జిల్లా పోలీసు అధికారులతో గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఐజీ



నేర సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్ ఐపీఎస్, హాజరైన జిల్లా పోలీసు యంత్రాంగం

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయి

- **ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్**
- **హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే**

**ఇటిక్యాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలతోనే దేశంలో, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరిగి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతాయని ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో 9 ఏళ్లలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ విమర్శించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమం 5వ రోజు మండల పరిధిలోని తిమ్మాపురం, బీచుపల్లి, కొండపేట, యాక్తాపురం గ్రామాలలో కార్యకర్తలతో కలిసి ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ చేపట్టారు. గ్రామంలోని వాడవాడలా ఇంటింటికి తిరుగుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంలో ప్రజలకు అభివృద్ధి చేయలేదని అలాగే రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో 9 ఏళ్లుగా నిరుపేద ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని, ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూం అందలేదని సిలిండర్ ధరలు విపరీతంగా ఉన్నాయని నిత్యావసర ధరలు ఆకాశాన్నంటాయని ప్రజలు తమ దృష్టికి తెచ్చి వారి వారి బాధలను పంచుకుంటున్నారని అలంపూర్ నియోజకవర్గంలో అవినీతి కమిషన్లతో రాజ్యమేలుతున్నారని అక్రమ ఇసుక, మద్యం దందాలతోఅధికార పార్టీ నాయకులు అక్రమంగా ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని విమర్శించారు. అవినీతి కుటుంబ పాలన అంతమందించే సమయం ఆసన్నమవుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రైతు కష్టాలు, పేద ప్రజల కష్టాలు తొలగిపోతాయని నిరంకుశ పాలనతో తెలంగాణ ప్రజలు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్న ఆయన మండిపడ్డారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలనను తరిమికొట్టేందుకు సోనియా గాంధీ రాజ్యం చూసేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఈ యాత్రలో ఏ గ్రామానికి ఏఇంటికి వెళ్లిన కేంద్ర బిజెపి పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ప్రజలు తమ దృష్టికి తెస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంతోనే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. అంతకు ముందు బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాగశిరోమణి, ఎర్రవల్లి సర్పంచ్ రవి, రుక్మానందరెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



బీచుపల్లి ఆంజనేయస్వామి సన్నిధిలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

## అసెంబ్లీలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతూ ఏకగ్రీవ ఆమోదం

**ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన నడిగడ్డ ఎమ్మెల్యేలు, వాల్మీకి నాయకులు**

**ఇటిక్యాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** అన్ని రంగాలలో వెనకబడిన వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ శుక్రవారం అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. మరికొన్ని కులాలను కూడా ఎస్టీ జాబితాలో చేరుస్తున్నట్లు అసెంబ్లీలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించారు. గతంలో కూడా తెలంగాణ అసెంబ్లీ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మాణం చేసి పంపిందని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని తిరిగి రెండోసారి అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం చేసి కేంద్రానికి పంపినట్లు నడిగడ్డ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అబ్రహాంలు వివరించారు. అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఇప్పటికే నడిగడ్డ వాల్మీకి నాయకులు, ఎమ్మెల్యేలను కలిసి ఒత్తిడి తెచ్చారు. దీంతో ముఖ్యమంత్రి కెసిఆర్ మరోసారి శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో ఏకగ్రీవ ఆమోదం తెలిపి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ కేంద్రానికి పంపడంతో నడిగడ్డ వాల్మీకి సంఘం నాయ కులు రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, నడిగడ్డ వాల్మీకి సంఘం నాయకులు హైదరాబాద్‌లో ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అబ్రహాంలతో కలిసి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ ఏకగ్రీవ ఆమోదం తెలపడంతో వాల్మీకులతో కలిసి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న దృశ్యం

## నాటుసారా తయారీదారుని నుండి 86 బ్యాగుల నల్లబెల్లం, 4 బ్యాగుల పటిక బెల్లం స్వాధీనం

**తెల్కపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** అక్రమంగా నాటుసారా తయారీ కోసం విక్రయించడానికి డంపింగ్ చేసి దాచిపెట్టిన 86 బ్యాగుల బెల్లం, 4 బ్యాగుల పటిక బెల్లం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఎక్సైజ్ సిఐ పరమే శ్వర్‌గౌడ్ అందించిన వివరాల ప్రకారం లింగాల మండలం సూరాపూర్ గ్రామానికి చెందిన మూడవత్ రాజు గ్రామంలోని తన వ్యవసాయ పొలంలోని బావిదగ్గర 86 బ్యాగులలో నల్ల బెల్లం పొడర్, నాలుగు బ్యాగులలో నల్లబెల్లం పొడర్, నాలుగు బ్యాగులలో పటిక నిల్వ చేశాడన్న పక్క సమాచారంతో శుక్రవారం సూరాపూర్ గ్రామానికి ఎక్సైజ్ సిబ్బందితో కలిసి వెళ్లి రైడింగ్ చేయగా నాటుసారా తయారీ కోసం దాచి ఉంచిన 86 బ్యాగుల నల్లబెల్లం, 4 బ్యాగుల పటిక లభించడంతో వాటిని స్వాధీనం చేసుకుని నిందితుడు మూడవత్ రాజుపై కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ పరమేశ్వర్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ పరమేశ్వర్‌గౌడ్‌తో పాటు ఎస్సై రవిచెల్ల, ఎక్సైజ్ సిబ్బంది రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

**దేవరకద్ర, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామ పారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళహారతి, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి, జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాలకు మొబిలైజేషన్ పెంచండి

● **మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్**

**నవాబ్‌పేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** నవాబ్‌పేట మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో నిర్వహిస్తున్న క్లస్టర్డ్ యాపిల్ యూనిట్ నిర్వహణ బాగుందని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. శుక్రవారం ఆయన నవాబ్‌పేట తహసిల్దార్ కార్యాలయాన్ని, ఎంపిడిఓ కార్యాలయాన్ని, మండల మహిళా సమాఖ్యలో నిర్వహిస్తున్న క్లస్టర్డ్ యాపిల్ యూనిట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తహసిల్దార్ కార్యాలయంలో ధరణి సెక్షన్‌ను సందర్శించి ఇప్పటి వరకు ధరణి కింద మండలంలో బుక్ అయిన స్లాట్స్, ప్రత్యేకించి శుక్రవారం బుక్ అయిన స్లాట్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని తీగలపల్లి గ్రామానికి చెందిన ఎండి జహంగీర్ అనే భూ విక్రయదారులతో జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడుతూ ధరణి కింద స్లాట్ ఎప్పుడు బుక్ చేసుకున్నారని? ఏ టైం ఇచ్చారని అడిగారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం తనిఖీ చేసి ఎంపిడిఓ శ్రీలత, ఎంపిఓ, సిసిలతో మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్య, చేస్తున్న పనుల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ కింద కూలీల సంఖ్యను పెంచాలని, ఇప్పుడు ఎలాంటి పంట కోతలు వంటివి లేనందున ప్రతి గ్రామంలో కనీసం 35 మంది కూలీలైన పనచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగానుఎంపిడిఓ, ఎపిఓ, సిసిలు క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో తిరిగి కూలీల సంఖ్య పెంచే విధంగా చూడాలన్నారు. ఎంఎంఎస్‌లో క్లస్టర్డ్ యాపిల్ యూనిట్‌తో పాటు, చింతపండు యూనిట్ కూడా నిర్వహి స్తున్నామని, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో క్లస్టర్డ్ యాపిల్ సేకరించి దాని ద్వారా గుజ్జుని తీసి స్క్వాష్ కంపెనీకి పంపిస్తున్నామని, దీనిద్వారా వచ్చిన లాభాన్ని మండలంలోని మండల మహిళా సభ్యులకు పంపిణీ చేస్తామని, అలాగే దీంతోపాటు చింతపండు తయారీని కూడా రైతుల నుంచి సేకరించి చేస్తామని, గడిచిన రెండేళ్ల నుంచిఈ యూనిట్‌ను నిర్వహిస్తున్నట్లు ఎంపి డిఓ శ్రీలత, నిర్వాహకులు కలెక్టర్ వివరించారు. పక్కనే ఉన్న సీతాఫల్ విత్తనాలను జిల్లా కలెక్టర్ పరిశీలిస్తూ ఇక్కడ వేరు చేస్తున్న సీతాఫల్ విత్తనాలను జిల్లా లోని తెలంగాణ హరితహారం కింద నర్సరీలను పంపించాలని తెలిపారు. ఇదే యూనిట్‌లో టమాట తయారు చేసేందుకు కూడా మహిళలు సిద్ధంగా ఉన్నారని, అందుకు అనుమతి కోరగా జిల్లా కలెక్టర్ సమ్మతించారు. అనం తరం జిల్లా కలెక్టర్ మండలంలోని ఎన్మన్‌గండ్ల గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ జనాభా 18 సంవత్సరాలు పైబడి ఉన్న వారి సంఖ్య, కంటి వెలుగు వైద్య శిబిరం కింద పరీక్షించాల్సిన వారి లక్ష్యం, ఇప్పటివరకు పరీక్షించిన వారి సంఖ్య, రీడింగ్ అద్దాల పంపిణీ, ప్రిస్క్రిప్షన్ అద్దాల వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, కంటి వెలుగు, వైద్య శిబిరం వైద్యురాలితో అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ భర్త హనుమంతుతో కంటి వెలుగు వైద్య శిబిరానికి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరిని పరీక్షించుకునేలా చైతన్యం చేయాలని, ప్రతి ఒక్కరు కంటి వెలుగు వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకునే విధంగా ముందు గ్రామంలో తెలియజేయాలని అన్నారు. కాగా ఇప్పటివరకు 1378 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 225 మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేయగా, 106 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలుఇచ్చేందుకు ఆర్డర్ చేసినట్లువైద్య అధికారులు కలెక్టర్‌కు వివరించారు. స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, నవాబ్‌పేట ఎంపిడిఓ శ్రీలత, డిప్యూటి తహసిల్దార్ లిచతారెడ్డి ఉన్నారు.



కంటి వెలుగు సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## నెరవేరనున్న దశాబ్దాల వాల్మీకి బోయ కులస్తుల కల

**అలంపూర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్, గద్వాల ఎమ్మెల్యేలు వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ శుక్రవారం బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఏకగ్రీవ తీర్మాణం చేస్తూ కేంద్రానికి మరోసారి పంపనున్నట్లు కెసిఆర్ వెల్లడించారు. అయితే గతంలో కూడా అసెంబ్లీలో తీర్మాణం చేసి పంపితే కేంద్ర ప్రభుత్వానికి పంపితే పట్టించుకోలేదని అయినా మరోసారి వాల్మీకి బోయలను, మరికొన్ని కులాలను ఎస్టీ జాబితాలో చేస్తున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా దశాబ్దాల కాలంగా వాల్మీకి బోయలు చేస్తున్న పోరాట కల నెరవేరింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది. గత కొంతకాలంగా అలంపూర్ ఎమ్మెల్యే డా.వి. ఎం అబ్రహం, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కూడా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ అన్ని రంగాలు వెనుకబడిన వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని చేస్తున్న కృషి ఫలించింది. ఈ సందర్భంగా జిల్లాలోని వాల్మీకి సోదరులు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మంత్రులు, అలంపూర్ ఎమ్మెల్యేలు అబ్రహాం, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు

**కోయిల్‌కొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండ లోని 6వ అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం వైద్యారోగ్య శాఖ అధికారులు, చిన్నారులకు వైద్యారోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బి. కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామంలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాలలో చిన్నారులకు వైద్యారోగ్య పరీక్షలు నిర్వహించాలని వైద్యారోగ్యశాఖ అధికారులకు ఆయన సూచించారు. మన రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడిల బలోపేతానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. చిన్నారుల సంక్షే మం కోసం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడి కేంద్రాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్య క్రమంలో వైద్యారోగ్యశాఖ అధికారులు డా.ఫారుఖ్అలీ, డా.తసీనా సుల్తానా, ఫార్మసిస్టు మహేందర్, ఎఎన్ఎం కవిత, అంగన్‌వాడి టీచర్ బి. సత్యమ్మ, ఆయా స్వాతి తదితరులు పాల్గొన్నారు.